# సర్కార్ వైఫల్యం-వరద భీభత్సం

ప్రభుత్వ వైఫల్యం వల్లే వరదల్లో నెల్లూరు, కడప జిల్లా ప్రజలు బాగా నష్టపోయారని మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి వ్యాఖ్యానించారు. 23వతేది సాయంత్రం ఇందిరా భవన్‌లో విలేఖరులతో మాట్లాడారు. వరద పరిస్థితిని అంచనా వేసే యంత్రాంగం లేకపోవడం వల్ల కడప పట్టణం నీట మునిగింది. నెల్లూరు పట్టణ శివారు ప్రాంతాలు నీట మునిగాయి. ముఖ్యమంత్రి తన ప్రభుత్వ వైఫల్యం కప్పిపెట్టుకొనేందుకు అధికారులపై నెపం పెట్టి కలెక్టరును బదిలీ చేశారు. సోమశిల, కండలేరు ప్రాజెక్టుల్లో పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేసుకొనే వసతికి 100 కోట్లు ఖర్చు పెడితే సరిపోతుంది. కాని అవగాహన లేమితో ఇంకుడు గుంటలకు

## నేదురుమల్లి ధ్వజం

వందల కోట్లు ఖర్చుపెడుతున్నారు. భారీ వర్షాల వల్ల గూడూరు, వెంకటగిరి, నెల్లూరు టౌన్, సైదాపురం, డక్కిలి, మనుబోలు మండలాల్లో బాగా నష్టం జరిగింది. ఎప్పుడూ నీళ్లురాని మామిడి కాల్వ ఉధృతంగా ప్రవహించడం వల్ల స్వర్ణముఖి పరవళ్లు తొక్కుతూ వాకాడు వరకు వచ్చింది. వరదల వల్ల వరి, నిమ్మ రైతులు బాగా నష్టపోయారు. పేదల ఇళ్లు ధ్వంసమయ్యాయి. ఏ ఒక్కరిని ప్రభుత్వం సరిగ్గా ఆదుకోలేదు. రాష్ట్రం వద్ద ప్రకృతి వైపరీత్యాల నిధి ఖాతాలో 208 కోట్లున్నాయి. వీటిని వినియోగించేందుకు కలెక్టర్లకు సర్వాధికారాలున్నాయి. కాని ప్రభుత్వం వీరిపై

కొరవ 8వ పేజీలో



తెలుగు గంగ కాలువకు వచ్చిన వరదకు కొట్టుకెళ్లిన వెంకటగిరి మండలంలోని జంగాలపల్లి గ్రామంలో పర్యటిస్తున్న మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్దనరెడ్డి, జడ్పీ ఛైర్మన్ వెంచలబాబు యాదవ్, ఎమ్మెల్యే రాజ్యలక్ష్మి.

# మూడేళ్లకు సోమశిల నిండుతుంది

ఎటువంటి పరిస్థితులలోనూ వచ్చే మూడేళ్లలో సోమశిల ప్రాజెక్టుకు పూర్తి సామర్థ్యం చేకూరుస్తామని రాష్ట్ర భారీ నీటిపారుదల శాఖ మంత్రి మండవ వెంకటేశ్వరరావు చెప్పారు. కండలేరు అతిథి గృహంలో 22వతేది విలేఖర్లతో మాట్లాడారు. భూసేకరణకు సంబంధించి వివిధ కేసులు పెండింగ్‌లో వున్నందున సోమశిల ప్రాజెక్టులో పూర్తి సామర్థ్యంతో నీటిని నిల్వ చేయలేక పోతున్నాం. ఈ ప్రాంతంలో భూసేకరణకు సంబంధించి 36కోట్ల రూపాయలకు అవార్డు పాస్ కాగా, ఇప్పటి వరకు 3.76కోట్లు చెల్లించామన్నారు. ఇంకా 12కోట్లు విడుదల చేసి వున్నాం. మరో 17కోట్లు ఎల్‌ఓసి క్రింద జారీ చేస్తున్నాం. ఈ ఏడాది సోమశిలలో రిజర్వాయరు పొర్లుకట్ట మెత్తబడిన విషయాన్ని మంత్రి దృష్టికి తీసుకరాగా ఈ వ్యవహారాన్ని పరిశీలించేందుకు ఒక నిపుణుల కమిటీని పంపుతామని, వారి నుండి నివేదికలు అందిన తర్వాత ఒక నిర్ణయం తీసుకొంటామన్నారు. సోమశిల రిజర్వాయరు కింద పారుదలలో వున్న బ్రాంచి కాల్వల మరమ్మత్తుల కోసం రైతులు ముందుకు రావాలని మంత్రి విజ్ఞప్తి చేశారు. రైతులు భాగస్వామ్యమైతే ప్రభుత్వం కూడా సహకరిస్తుందన్నారు. సోమశిల రిజర్వాయరు మరమ్మత్తు పనులు యుద్ధ ప్రాతిపదికన పూర్తి చేయాలని మంత్రి ఆదేశించారు. అలా కాని పక్షంలో పెనాల్టీ బేస్ క్రింద పనులను పరిగణిస్తామన్నారు. సమావేశంలో చిన్న నీటిపారుదల శాఖామంత్రి కె.ఇ. ప్రభాకర్, జిల్లామంత్రి ఆదాల ప్రభాకరరెడ్డి కూడా పాల్గొన్నారు.

## మండవ హామీ

### వెంకటగిరిలో వరద

గతవారంలో కురిసిన భారీ వర్షాలకు వెంకటగిరి ప్రాంతంలో ఎండిన చెరువులన్నీ నీటితో నిండిపోయాయి. వరద నీరు ఉధృతికి తెలుగుగంగ కాలువ వెంకటగిరి సమీపంలోని జంగాలపల్లి వద్ద, పంజాం గ్రామం వద్ద గండిపడి కాలువలో నీరు గ్రామాల్లోకి వచ్చేసింది. సర్వస్వం కోల్పోయి రెండు గ్రామాల ప్రజలు కట్టుబట్టలతో మిగిలారు. వెంకటగిరి మండలంలోని అమ్మవారి పేట, మొగళ్లగుంట, గొల్లగుంట, చెరువులకు గండ్లుపడ్డాయి. వెంకటగిరి టౌన్‌లో గత పది సంవత్సరాల తర్వాత మళ్లీ వరదనీరు ప్రవహించింది. కైవల్యానది, గడ్డేరు పొంగిపొర్లాయి. టౌన్ నడిబొడ్డులో ఉన్న తోలమిట్ట కాలువ, బొమ్మిడి కాలువల నీళ్లు పలు ప్రాంతాల్లో ఇళ్లలో ప్రవేశించాయి. ఒక్కసారి చుట్టుముట్టిన నీటిని చూసి పట్టణ ప్రజలు భయభ్రాంతులయ్యారు.

### పేదలను ఆదుకున్న పనికి ఆహారపథకం

పనికి ఆహార పథకం క్రింద ఎస్సీ కార్పొరేషన్ విడుదల చేసిన నిధులు వెంకటగిరి నియోజకవర్గంలో పేదలను ఆదుకొన్నాయి. ఈ పథకం ద్వారా వెంకటగిరికి 3.80లక్షలు, డక్కిలికి 3.34 లక్షల రూపాయలు నిధులు మంజూరయ్యాయి. ఈ నిధులతో వెంకటగిరి మండలంలో పారవోలు ఎస్.జె.ఎఫ్.ఎస్. భూములకు పర్కులేషన్ ట్యాంక్ నిర్మించేపనులు చేపట్టారు. బసవాడ చెరువు వరవు కాలువ మరమ్మత్తులు, సి.సి.కండ్రిగలో రోడ్ల నిర్మాణం చేపట్టారు. కుమ్మరిగుంటలో

కొరవ 8వ పేజీలో

# జనం ఫుల్ - కలెక్షన్ నిల్

ఆర్టీసి సమ్మెను విచ్ఛిన్నం చెయ్యాలన్న ప్రభుత్వ ప్రయత్నం కొంత మందికి అయాచిత వరమైంది. సమ్మెలో వున్న ఉద్యోగుల స్థానంలో తాత్కాలిక సిబ్బంది, పోలీసులతో నడిపిన బస్సుల కలెక్షన్‌లలో వేల రూపాయల అవినీతి జరిగిపోయింది. ఎవరికి చిక్కింది వారు దోచుకుని తిన్నారు. ఎలాగైనా బస్సులు నడపాలని ఆర్టీసి యాజమాన్యం

## జిల్లావార్తలు

డ్రైవర్లుగా, కండక్టర్లుగా పోలీసులను ఎంపికచేసి 50కిపైగా బస్సులను గత రెండు, మూడు రోజులుగా నడిపింది. మామూలుగా ఈ బస్సులన్నీ ప్రయాణీకులతో క్రిక్కిరిసి నడిచాయి. వాస్తవంగా కలెక్షన్లు లక్షలాది రూపాయల్లో రావాలి. కాని సాయంత్రం కలెక్షన్లు వేల రూపాయల్లో వచ్చాయి. కలిగిరి - నెల్లూరు రూట్‌లో ఒకరోజు ఆర్టీసి బస్సు తిరిగితే 8వేల రూపాయలు కలెక్షన్ వస్తుంది. పోలీసు కండక్టర్లు కేవలం 400 రూపాయలే కలెక్షన్‌గా కట్టారు. పోలీసు కండక్టర్ల దెబ్బకు దిమ్మతిరిగిన ఆర్టీసి యాజమాన్యం, కొత్తగా కండక్టర్ల నియామక ప్రకటనవిచ్చింది. పోలీసులు కండక్టర్లుగా మారి చేసిన నిర్వాకానికి ఎస్పీ సైతం ఆశ్చర్యపోయారు. పోలీసులు డ్రైవర్లుగా పనిచేస్తారు కాని, కండక్టర్లుగా పనిచేయరని ప్రకటించి ఆర్టీసిని రక్షించారు. ఎస్పీ, పోలీసుల ధోరణిని ఎంత మార్చాలని చూసినా కుక్కతోక వంకర సామెతను వారు గుర్తుకు తెస్తూనే వున్నారు.

### ఎమ్మార్వోను నిలదీసిన రైతులు

దీర్ఘకాలంగా ఉన్న సమస్యను వెంటనే పరిష్కరించాలని కోరుతూ డక్కిలి మండలం పాతనాలపాడు దళితులు ఎమ్మార్వోను చుట్టుముట్టారు. గ్రామంలోని 60 కుటుంబాల దళితులు ఇరవైఏళ్ల నుంచి అనాధీనంగా వున్న 360 ఎకరాల భూమిని సాగుచేసుకొంటున్నారు. నాలుగేళ్ల కిందట అటవీశాఖ అధికారులు కొత్తగాసర్వేచేసి ఈ భూమిని అటవీశాఖ పరిధిలో వున్నట్లు రికార్డులలో నమోదు చేశారు. అప్పటి నుంచి అటవీ

కొరవ 8వ పేజీలో

విజయదశమి
శుభాకాంక్షలతో..
ఈ విజయదశమి మీకన్నీ విజయాలే కలిగించాలని కోరుకుంటూ... మిత్రేయోభిలాషి
ప్రమోటర్ ఆర్.వి. రాజు
R.V.R. ఎస్టేట్స్
RVR ESTATES
బాబానగర్, ముత్తుకూరు రోడ్డు, నెల్లూరు-4.
Phone : 327385 (O), 316584 (R)
బాబానగర్‌లో చేరండి !
ఆరోగ్యము పొందండి !
Kalyani Ads - 347057



THE UNDISPUTED LEADER
Priya Cement
43 / 53 / Coastal King / Super Grade Cement
KING AMONG CEMENTS

# జిల్లావార్తలు

5వ పేజీ కొరవ

అధికారుల నుంచి పలు ఇబ్బందులను వీరు ఎదుర్కొంటున్నారు. ఈ పరిస్థితిని తట్టుకోవడానికి తమకు పట్టాలు మంజూరు చేయాలని రెవిన్యూ అధికారుల చుట్టూ తిరుగుతున్నారు. చివరికి సహనం నశించి ఎమ్మార్వోను దిగ్బంధనం చేయడంతో కలెక్టర్‌కు వెంటనే ఒక నివేదిక పంపుతామని ఎమ్మార్వో స్వామినాథం వారికి హామీ ఇచ్చారు. సాగు చేసుకున్న ఆ భూమి తప్ప మరో జీవనాధారం లేదని ఈ కుటుంబాల వారు వాపోతున్నారు.

## జనార్ధనరెడ్డి పరామర్శలు

వెంకటగిరి నియోజక వర్గంలో వరద తాకిడికి దెబ్బతిన్న పలు గ్రామాలను మాజీ ముఖ్యమంత్రి నేదురుమల్లి జనార్ధనరెడ్డి, ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ పర్యటించి బాధితులను పరామర్శించారు. ప్రకృతి వైపరీత్యాలలో ప్రభుత్వం బాధితులను ఆదుకోకపోగా వారి నుంచి లబ్ధిపొందేందుకు మార్గాలను వెతుకుతుందని జనార్ధనరెడ్డి విమర్శించారు. గండ్లు పడిన చెరువులకు శాశ్వత మరమ్మత్తులు చేయించక, తాత్కాలిక మరమ్మత్తులతో పార్టీ కార్యకర్తలకు జీవనోపాధి కల్పిస్తుందన్నారు. తెగిన చెరువులకు ప్రొక్లయినర్‌తో గంటలలోనే మరమ్మత్తు చేసే అవకాశాన్ని ఉపయోగించుకోక రింగ్‌బండ్‌ల ఏర్పాటు పేరిట లక్షలాది రూపాయలు దుర్వినియోగం చేస్తున్నారని విమర్శించారు. వరదలలో మృతి చెందిన వారికి 50వేలు ప్రకటించారు. కానీ, ప్రభుత్వం రెండు లక్షలిచ్చే పథకాన్ని ఎందుకు నాశనం చేసిందో అర్థం కావడం లేదన్నారు. వెంకటగిరి నియోజకవర్గంలో గొడ్డేరు, కైవల్యానది, నేరేడు కాలువ, అలవలేరు వాగు వల్ల ప్రజలకు వరద ముప్పుకు గురికాకుండా దీర్ఘకాలిక ప్రణాళిక తయారుచేసి రాబోయే కాలంలో ప్రజలకు ఇబ్బందులు రాకుండా చూస్తామన్నారు. ఎమ్మెల్యే రాజ్యలక్ష్మమ్మ ద్వారా వెంకటగిరి ప్రాంతానికి భారీగా నిధులు మంజూరు చేసేందుకు కృషి చేస్తానని అన్నారు. తెలుగు గంగ కాలువకు ప్రభుత్వం నీరు విడుదల చేసినప్పుడే వెంకటగిరి మండలం జంగాలపల్లికు ముప్పు ప్రమాదం వుందని రాష్ట్ర నీటిపారుదల శాఖ మంత్రికి చెప్పానని అయినా ఆయన పెడచెవిన పెట్టారని జనార్ధనరెడ్డి విమర్శించారు. ప్రకృతి వైపరీత్యం వల్ల ఇన్ని చోట్ల నష్టపోగా, జంగాలపల్లి వాసులు మంత్రి వైపరీత్యం వల్ల నష్టపోయారని ప్రభుత్వం వారికి నష్టపరిహారం చెల్లించి, వేరేచోటుకు తరలించే విషయమై వెంటనే నిర్ణయం తీసుకోవాలన్నారు. వరదతుఫాన్ సహాయక చర్యలలో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు కోత విధించడం విచారంగా వుందన్నారు. పర్యటనలో జిల్లా పరిషత్ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, జిల్లా కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి తదితరులు పాల్గొన్నారు.



మాజీ గవర్నమెంట్ ప్లీడరు, సీనియర్ న్యాయవాది గొటూరు పద్మనాభయ్య కుమారుడు శివరామకృష్ణ, గూడూరు చింతపల్లి సాయిబాలా కుమార్తె వెంకటప్రసూన వివాహం 18 తేదీ ఉదయం నెల్లూరు టిటిడిలో జరిగింది.

## సోమశిల

5వ పేజీ కొరవ

తూడు చెరువు అభివృద్ధి పరచడం, కలవలపూడిలో చింతమాను గుంట మరమ్మత్తులు చేయడం మూడు వ్యవసాయబావులు తవ్వుతున్నట్లు వెంకటగిరి మండలాధ్యక్షుడు బీరాజారెడ్డి తెలిపారు. డక్కిలికి ఎస్సీ కార్పొరేషన్ ద్వారా మంజూరైన 3.34లక్షలతో అవసరమైన పనులు చేపడుతున్నట్లు ఆ మండలాధ్యక్షుడు పోలిపాక రమణయ్య తెలిపారు. ఈ నిధులతో తెలుగు గంగ బ్రాంచి కాలువ టూవీల్ తూము నుంచి కాలువ నిర్మాణం చేపడతామని తెలిపారు. కరువు కాలంలో విడుదలైన నిధులతో వెంకటగిరిలో ప్రత్యేకంగా పనులు ప్రారంభం కావడం విశేషం.

## వైఫల్యం

5వ పేజీ కొరవ

అజమాయిషీ చేయడం వల్ల బాధితులకు సరిగ్గా సహాయం అందలేదన్నారు. వరదల్లో చనిపోయిన వారికి 2లక్షల రూపాయల ఎక్స్‌గ్రేషియా చెల్లించాల్సి వుండగా ప్రభుత్వం ఎల్ఐసికి ప్రీమియం కట్టక పోవడం వల్ల 50వేలే ఇస్తున్నట్లు చెప్పారు. ఇళ్లు కోల్పోయిన వారికి ఇళ్లు కట్టిస్తానని ఇళ్లమంత్రి చెబుతున్నారు. దీనిలో వాస్తవమెంతో అర్థం కావడం లేదన్నారు. జిల్లాలో మళ్లీ వర్షాలు వస్తాయి. చెరువుల గండ్లు వెంటనే పూడ్చకపోతే ఇబ్బందులు తప్పవు. జిల్లాలో 800కోట్లకుపైగా నష్టం జరిగి వుంటుంది. వరద వచ్చి వారమైనా నివేదికలు తయారు చేయక పోవడమేమిటని జనార్ధనరెడ్డి ఎద్దేవా చేశారు. గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు ఇంకా ప్రభుత్వాధికార్లు బియ్యం పంచలేక పోయారని డిసిసి అధ్యక్షుడు సి.వి.శేషారెడ్డి ఆరోపించారు. వెంకటగిరికి వరద వల్ల బాగా నష్టం జరిగిందని శాసనసభ్యురాలు రాజ్యలక్ష్మమ్మ వాపోయారు. సమావేశంలో ఆనం వివేకానందరెడ్డి, జడ్పీ ఛైర్మన్ చెంచలబాబు యాదవ్, పనల పెంచలయ్య, మేకపాటి చంద్రశేఖరరెడ్డి, కోటంరెడ్డి శ్రీధర్‌రెడ్డి, ఏ.వి. రమణారెడ్డి తదితరులు పాల్గొన్నారు.






**జమీన్‌రైతు చందా**

సంవత్సర చందా రూ.100లు

విదేశాలకు రూ.750లు

జిల్లా ప్రజాసంక్షేమం కోసం అహర్నిశలు పాటుపడుతున్న కేంద్రగ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు

# శ్రీ యం. వెంకయ్యనాయుడు గారికి

# విజయదశమి శుభాకాంక్షలు

ఢిల్లీ కెళ్లినా స్వంత జిల్లాను మరువకుండా కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామంత్రిగా బాధ్యతలు స్వీకరించిన అనతికాలంలోనే నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధికై అత్యంత ప్రాధాన్యత నిచ్చి తన సహచర కేంద్ర మంత్రుల పర్యటన కార్యక్రమాల్లో భాగంగా సమాచార ప్రసార శాఖ మంత్రిణి శ్రీమతి సుష్మాస్వరాజ్ గారిచే *ఉదయగిరిలో టి.వి. రిలేస్టేషన్,* అప్పటి పర్యాటక శాఖా మంత్రి శ్రీ అనంతకుమార్ గారిచే *ఉదయగిరి కోటకు పర్యాటక కేంద్రంగా* గుర్తింపునిచ్చి, కనుమూరు దర్గాకు వచ్చే యాత్రికుల సౌకర్యార్థం యాత్రినివాస్‌ను కట్టించారు. దేశంలోనే మొట్టమొదటిసారిగా రూ.**40**కోట్లతో *గ్రామీణ మంచినీటి సంస్కరణ పథకం,* రూ.**20**కోట్లతో గ్రామీణ పారిశుద్ధ్య ఉద్యమ పథకాలను **నెల్లూరు జిల్లా ప్రజలకు** మంజూరు చేయించారు. రూ.**7.90**కోట్లతో నెల్లూరు తూర్పు ప్రాంతవాసులకు దాహార్తి తీర్చేందుకు *పెన్నా మంచినీటి పథకాన్ని,* భవన నిర్మాణంలో గ్రామీణ ప్రాంతాల వారికి శిక్షణనిచ్చేందుకు వెంకటాచలంలో హడ్కో వారిచే *గ్రామీణ నిర్మిత కేంద్రం,* హడ్కో మరియు **EMPTC** ద్వారా *అత్యాధునిక మండల పరిషత్ కార్యాలయ* నిర్మాణానికి శ్రీకారం చుట్టారు. **25**వేల టన్నుల సామర్థ్యంగల *గిడ్డంగులను* ఎఫ్.సి.ఐ. ద్వారా మంజూరు చేయించి రైతాంగ సమస్యలు తెలిసిన రైతు బిడ్డగా నిలిచారు. *ప్రధానమంత్రి గ్రామ సడక్ యోజన* క్రింద నెల్లూరు జిల్లాలో రోడ్ల నిర్మాణానికి ఎక్కువ మొత్తంలో నిధులు, **జాతీయ రహదారి విస్తరణకై** మన ప్రాంతంలోని హైవేపనులు త్వరితగతినగా జరిగేందుకు నిధులు సమకూర్చి, E.A.S క్రింద జిల్లాకు కేంద్రం నుంచి అదనపు నిధులు తెచ్చారు. **బుచ్చిరెడ్డిపాళెం పరిశుభ్రత** కోసం ప్రజలు ఎదుర్కొంటున్న డ్రైనేజి సమస్య తీర్చేందుకు కోటి రూపాయల నిధులు, జిల్లాలో **అధిక సంఖ్యలో వాటర్ షెడ్లు** మంజూరు చేయించి, AIBP కింద **కనుపూరు కెనాల్‌**కు నిధులు తెచ్చి జిల్లావాసుల మదిలో నిలిచారు. జిల్లా టెలిఫోన్ వ్యవస్థలో **వైర్‌లెస్ లూప్‌లైన్** కింద చేర్పించి, ప్రయాణీకుల సౌకర్యార్థం నెల్లూరు **రైల్వే స్టేషన్‌లో ఫుట్ ఓవర్ బ్రిడ్జి,** తూర్పు ప్రాంతాలలో **రైల్వే బుకింగ్ ఆఫీస్** ఏర్పాటు చేయించారు. ప్రైవేటు రంగంలో **జిల్లాలో మెడికల్, ఇంజనీరింగ్, ఎం.బి.ఎ, ఎం.సి.ఎ. కళాశాలల** ఏర్పాటు కోసం అనుమతి మంజూరుకు సహకారాన్ని అందించారు. పేదప్రజల అభ్యున్నతి కోసం దేశంలోనే మొట్టమొదటిసారిగా ప్రవేశపెట్టబడిన ప్రభుత్వ ప్రజా సంగమంతో వెలుగురేఖ పథకాన్ని కేంద్ర ఆర్థికమంత్రి **శ్రీ యశ్వంత్ సిన్హా** గారిచే నెల్లూరు నుంచే ప్రారంభింపజేసి సింహపురి కీర్తిని దేశవ్యాప్తంగా విస్తరింపచేశారు. నెల్లూరు జిల్లా సమగ్రాభివృద్ధికై ప్రజల చిరకాల వాంఛగా వున్న **పెన్నానదిపై రెండవ బ్రిడ్జి, ప్రధాన బైపాస్‌రోడ్డు నిర్మాణం, నెల్లూరులో భూగర్భ డ్రైనేజి ఆధునీకరణ,** నెల్లూరులోని అన్ని ప్రాంతాల ప్రజల దాహార్తిని తీర్చేందుకు **రక్షిత మంచినీటి పథకాలు,** గుమ్మడిపూండి నుంచి నెల్లూరు వరకు **సబర్బన్ రైళ్ల విస్తరణ** వంటి అభివృద్ధి కార్యక్రమాలను చేపట్టాలని ఆశిస్తూ....



శ్రీ ముప్పవరపు వెంకయ్యనాయుడు

**జిల్లా అభివృద్ధి కోసం కంకణబద్ధుడై అభివృద్ధిని ప్రజల ముందుంచిన**

**ప్రియతమ నాయకుడు, కేంద్ర గ్రామీణాభివృద్ధి శాఖామాత్యులు**

## శ్రీ వెంకయ్య నాయుడు గారికి

**హృదయపూర్వక కృతజ్ఞతలతో**

## రాఘవ రెడ్డి

**ప్రొప్రయిటర్, హోటల్ మౌర్య, నెల్లూరు**